ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి




# బిబికె క్రికెట్ కప్ విజేత దమ్మన్నపేట



### రన్నర్‌గా నిలిచిన లక్ష్మీ పూర్
### మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ విన్నర్ సాగర్

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** మండలంలోని భీమరాజ్‌పల్లి గ్రామంలో భీమ్రాజు పల్లి బొమ్మనకుమార్ క్రికెట్ టోర్నమెంట్ బిబికె రెండవ రోజు ఆదివారం నిర్వాహకులు బొమ్మన కుమార్‌ప్రారంభించారు. కీ. శే. కంది లక్ష్మి నర్సమ్మనారాయణ, బొమ్మన వెంకమ్మ బుచ్చయ్య జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్ బొమ్మన కుమార్ నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన ఆటలో భీమరాజుపల్లి లక్ష్మి పూర్, దమ్మన్నపేట జట్టు పాల్గొన్నాయి. ఆదివారం ఉదయం జరిగిన సెమి ఫైనల్ మ్యాచ్‌లో భీమ్‌రాజుపల్లిపై లక్ష్మి పూర్ జట్టు విజయం సాధించి మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ నిలిచింది. సాయంత్రం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో లక్ష్మి పూర్ దమ్మన్నపేట జట్టు తలపడగా, దమ్మన్నపేట జట్టు విన్నర్‌గా నిలిచింది. లక్ష్మి పూర్ జట్టు రన్నర్‌గా నిలువగా సాగర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ విన్నర్‌గా నిలిచారు. విన్నర్‌గా నిలిచిన దమ్మన్నపేట జట్టుకు, రన్నర్‌గా నిలిచిన లక్ష్మి పూర్ జట్టుకు భీమ్‌రాజ్‌పల్లి బొమ్మన కుమార్ క్రికెట్ టోర్నమెంట్ (బిబికె) కప్పు ట్రోఫిని స్పాన్సర్ బొమ్మన కుమార్, ముక్తామునిి, నరేందర్ చేతుల మీదుగా విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మన నరేందర్, చౌటపల్లి తిరుపతి, బొమ్మన వెంకటేషం, కంది స్వామి, సింగారపు లచ్చయ్య, మహేష్, సాగర్, సామల రవి, రాయలింగు, కంది వెంకటేషం, కంది సత్యనారాయణ, చింతల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుంది



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న వరిధాన్యాన్ని యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వైస్ ఎంపిపి భూక్యా తిరుపతి నాయక్ హెచ్చరించారు. ఆదివారం చింతకుంట గ్రామంలోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద ఉన్న వరికొనుగోలు కేంద్రాన్ని బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో సందర్శించారు. ఈ సంధర్భంగా రైతులను అడిగి కొనుగోలు విషయంలో జరుగుతున్న ఆలస్యానికి గల కారణాలు, ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరిస్తున్న తీరును తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులను అరిగోస పెడుతూ రైతులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ నామమాత్రంగా కొనుగోలు చేస్తూ రైతులు రోడ్డు మీద పడే పరిస్థితి నెలకొల్పారని విమర్శించారు. ఒక పక్క సాగు నీరు లేక చేతికి వచ్చిన పంట ఎండిపోయిన దిక్కుతోచగా ఆత్మహత్యలు చేసుకుంటుంటే మరో పక్క పండిన కొద్దిపాటి పంటలు కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం వహించి అకాల వర్షానికి దెబ్బతినే విధంగా వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తాకి గద్దె దిగిపోక తప్పదని రైతులు వాపోతున్నారన్నారు. గత ఎన్నికలల్లో కాంగ్రెస్ మోసపూరిత హామీలిచ్చి ఓట్లను దండుకుని గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీలను అమలు చేయకపోగా కెసిఆర్ ప్రభుత్వంలో రారాజుగా ఉన్న రైతులను కాంగ్రెస్ హయాంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిచ్చగాళ్లుగా తయారు చేసిందని మండిపడ్డారు. తెలంగాణలో సన్న వరిధాన్యం పండించిన రైతులకే బోనస్ ఇస్తామనే నిబంధనలు పెడితే ఊరుకోమన్నారు. సన్న, దొడ్డు తేడాలేకుండా రైతులు పండించిన పంటకు మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కొత్తపెల్లి మండలంలో చింతకుంట, ఖాజీపూర్, మల్కాపూర్‌లో నత్తనడకన కొనుగోలు కేంద్రాలు నడుస్తున్నాయని, వెంటనే యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడు సయ్యాద్ చాంద్ పాషా, గ్రామశాఖ అధ్యక్షుడు పైడిపాల సతీష్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సోమిరెడ్డి లచ్చిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బోనాల శంకర్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్కూరి మల్లేశం, మాజీ వార్డు సభ్యులు గజ్జల సాగర్, బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ సలీం, రవీందర్ రెడ్డి, తదితరులున్నారు.

# అనుమతి లేని పాఠశాలల పేర్లు బహిర్గతం చేయాలి

### గుర్తింపులేని పాఠశాలలకు అనుకూలంగా డిఇఒ ప్రకటన
### ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి వెంకటేష్, రమేష్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ జిల్లాలో గుర్తింపు లేని పాఠశాలల పేర్లు బహిర్గతం చేయకుండా గుర్తింపు ఉన్న పాఠశాలల్లో మాత్రమే తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించాలని డిఈవో ప్రకటన చేయడం సరికాదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి వెంకటేష్, రమేష్‌లు పేర్కొన్నారు. అసలు జిల్లాలో ఏ పాఠశాలలకు అనుమతులు ఉన్నవి? ఏ పాఠశాలలకు అనుమతులు లేవో బహిర్గతం చేయకుండా ప్రకటనలు జారీ చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. గుర్తింపు లేని పాఠశాలలో చదివితే ఏమైనా సమస్యలు వస్తే తమకు సంబంధం లేదని ప్రకటించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఎందుకు గుర్తింపు లేని పాఠశాలలను గుర్తించి సీజ్ చేయడం లేదని ప్రశ్నించారు. గుర్తింపు లేకుండా నిర్వహణ జరిగితే గుర్తించి చర్యలు తీసుకునే బాధ్యత డీఈవోపై లేదా? అని ప్రశ్నించారు. కరీంనగర్ నగరంలో రెండు శ్రీ చైతన్య పాఠశాలలు గుర్తింపు లేవని విన్నవించినా ఎందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఇప్పటికీ సీజ్ చేయడం లేదని , కరీంనగర్ జిల్లాలో ఏ ప్రాంతంలో ఏ పాఠశాలకు అనుమతులు ఉన్నాయో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకటించాలని, లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

# మిషన్ భగీరథ పైప్‌లైన్ విస్తరణలో ఇష్టారాజ్యం

### పొంచి ఉన్న ప్రమాదాలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పిల్లి గుడ్డిదైతే ఎలుక ఆడిందే ఆట.. అనే సామెత చందంగా తయారైంది. మిషన్ భగీరథ అధికారుల పని తీరు. గుంతలు తవ్వి పైప్ లైన్ విస్తరణ పనులు చేసిన కాంట్రాక్టర్లు సరైన పర్యవేక్షణ లేని సంబంధిత అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుని పూడ్చడంలో తాత్సార్యం చేయడం విమర్శలకు తావిస్తోంది. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామ ప్రధాన రహదారి వద్ద మిషన్ భగీరథ ప్రధాన పైప్ లైన్ విషయంలో ఈ సమస్య నెలకొంది. రహదారి పక్క నుంచే ఉన్న ఈ పైప్ లైన్ గుంతల్లో ఏవేని వాహనాలు అదుపుతప్పి అటు వైపుగా దూసుకు వెళితే పెద్ద ప్రాణనష్టమే జరిగే అవకాశం ఉందని వాహనదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ రహదారి గుండా వందలాది వాహనాలు రాకపోకలు చేస్తుంటాయి. వద్ద రహదారి పొడవునా పక్కనే పైప్ లైన్ వేసి గుంతలు పూడ్చకపోవడంతో అదుపుతప్పి వాహనదారులు వాటిలో పడితే తీవ్ర గాయాలు కావడమే కాకుండా ప్రాణాపాయం కూడా లేకపోలేదని వాహనదారులు అంటున్నారు. ఒక వేళ లోడ్ తో ఉన్న భారీ వాహనాలు పైప్ లైన్ గుంతల పైపు దూసుకెళ్లి పైపులను ఢీకొంటే ఆ పైపులకు



డ్యామేజ్ జరిగే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.పైప్ లైన్ డ్యామేజ్‌తో మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పలువురు అంటున్నారు. అంతేకాకుండా ముత్తారం మండలంలోని ఓడేడు, అడవి శ్రీరాంపూర్ తో పాటు తదితర గ్రామాల్లో ఇలాంటి గుంతలు మరెన్నో ఉన్నాయి.ఓడేడ్ లో మిషన్ భగీరథ వాటర్



లీకేజ్,ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలోని ప్రధాన రహదారికి ప్రక్కన బీరెల్లి రవీందర్ గుప్తా ఇంటి సమీపంలో మిషన్ భగీరథ వాటర్ లీకేజీ కావడంతో త్రాగు నీరంతా వృధాగా పోతున్న అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని అధికారుల తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలే వేసవికాలం త్రాగునీరు ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో అధికారుల తీరుపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి పైప్ లైన్ గుంతలను పూడ్పించేందుకు తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# కుస్తీ రోడ్‌కు ప్రమాదకరంగా కల్వర్టుపై గుంత



ప్రజాపక్షం/నర్సాపూర్ (జి) : మండలంలోని అంజని తండా నుంచి కుస్తీ గ్రామానికి వెళ్లే మార్గంలో కల్వర్టుపై గుంత ఏర్పడింది,వాహనదారులు ఏమరుపాటుగా వెళ్లి అందులో పడిపోకుండా ఉండేందుకు స్థానికులు ఆ గుంతలో కర్రలు రాళ్లు వేశారు.అధికారులు స్పందించి మరమ్మతులు చేయించి గుంతను పూడ్చి ప్రమాదాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



ప్రజాపక్షం/చందుర్తి : చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1998–99 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేశారు. దాదాపు 25 సంవత్సరాల తర్వాత కలిసిన మిత్రులందరు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత జీవితంలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ఈ విధంగా చిన్ననాటి మిత్రులందరికీ ఒక దగ్గర కలవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.



ప్రజాపక్షం/వేములవాడ : వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005–06 లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 18 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు సన్మానించారు.

ప్రజాపక్షం/సోన్ : 1997–98 సంవత్సరములో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.సోన్ జడ్పీ హైస్కూల్ లో చదివిన మిత్రులు నిర్మల్ లోని ఫంక్షన్ హాల్ లో కలుసుకొని అప్పటి అనుభవాలు,అనుభూతులు మననం చేసుకొన్నారు.బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేశారు.చదుకొన్న రోజులోని సంగతులను తమ ప్రసంగాల్లో వివరించారు.25 ఏండ్ల తరువాత కలుసుకొని ఆనందానుభూతులు పంచుకొన్నా విద్యార్థులు తమ పరిచయాలు చేసుకొన్నారు.పూర్వ ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి,వెంకట్ రాంరెడ్డి,పత్తి శివ మహేష్ చందర్,జి.రాజేశ్వర్ లను శాలువ మెమంటో తో సత్కరించారు.25 సంవత్సరాల తరువాత అందరూ కలుసుకొని ఆనందానుభూతులు పంచుకొన్నారు.అలనాటి మధుర స్మృతులను 9899 బ్యాచ్ పూర్వ విద్యార్థులు నెమరు వేసుకొన్నారు.

# ధాన్యపు కుచ్చులను అందరూ కొనుకోవాలి

జిల్లా ఎస్‌పి జానకి షర్మిల



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : జిల్లా గ్రామా అభివృద్ధి సంస్థ, నిర్మల్ మండల సమాఖ్య వారు జిల్లా ఎస్పికి వరి ధన్య కుచ్చులను బహూకరించారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ పూర్వ కాలములో ప్రతి రైతు తన పొలంలో వేసిన పంట కోతకు వచ్చిన సమయంలో కొద్ది మొత్తంలో వరి కంకులను కోసి వాటిని సుబ్రపరిచి వాటిని ఒక్కకుచ్చు లాగా తాయారు చేసి తమ ఇంటిముందు లేదా చావిడిలో వేలాడదీస్తారు, దాని వలన ప్రతి రోజు పక్షులు ముఖ్యంగా పిచుకలు ఆ కుచ్చు మీద వాలి తింటూ ఉండేవి అలా పక్షులతో కల కల లాడే లోగిలిని లక్ష్మీ స్వరూపంగా ప్రతి ఒక్కరు బావించే వారు. కాల క్రమేనా కొడవళ్ళతో వరిని కోయటం కనుమరుగు అయింది, ఈ కుచ్చులు కనుమరుగు అయిపోయాయి. ఇప్పుడు జిల్లా గ్రామా అభివృద్ధి సంస్థ, నిర్మల్ మండల సమాక్య ద్వార చేపట్టిన సమీకృత వ్యవసాయ క్షేత్రంలో సాగవుతున్న వరి కంకుల తో వీళ్ళు ప్రతినిదుల ద్వార కోడలతో కోయించి సుబ్రపరిచి అట్టి కంకులను ఒక ప్రత్యేక అల్లిక ద్వార కుచ్చుగా తాయారు చేపించాటం జరుగుతుంది. ఇలా తాయారు చేపించాటం జరుగుతుంది, ఇలా తాయారు చేసిన కుచ్చులను ఈ మద్య జరిగిన ఎన్నికల్లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రంలలో ఉంచారు. అప్పుడు వచ్చిన అందరు ఆకర్షణతో అందరు కొనటానికి సిద్ధపడ్డారు, ఈ కుచ్చులను అందరు తమ ఇంటి ఆవరణలో బల్కనిల్లో వేలాడ దీయడం వలన పక్షులకుఆహరం మన కర్తవ్యంగా ఈ కుచ్చుల ద్వార ఇవ్వవచ్చు, ఈ కుచ్చులు ఒక సవత్సరం వరకు పాడు కావు, కొన్ని రాష్ట్రాలలో గృహ ప్రవేశాలకు, మరి కొన్ని వేడుకల్లో బహుమతులుగా ఇస్తారు. కాబట్టి ప్రతి ఒక్కరు ఈ కుచ్చులను కొనాలని, పక్షులకు ఆహరం ఇస్తూ ప్రకృతిని కాపాడాలని కోరారు.వీటిని కొనాలనుకొనే వారు.సంతోష్ 9652004859,రవి 9949123090 లను నిర్మల్ మండల సమాఖ్య,నిర్మల్ నందు సంప్రదించాలి.

# భూములు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ఎంఆర్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ రావు



ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : అమాయకమైన దళితుల భూములను ఆక్రమించుకున్న వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయడంతో పాటు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవరావు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో బాధితులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చింతలమానపల్లి మండలం బాలాజీ అనుకోడా, రేణవెల్లి శివారులోని శంకరయ్య సూర్యాదాస్, కొండయ్య, సోమయ్య, ఋషి, విజయ్‌లకు చెందిన దాదాపు 40 ఎకరాల భూమిని కొందరు కలిసి అక్రమంగా పట్టాలు చేసుకున్నారని ఆరోపించారు. బాధితులు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమించుకున్న పెత్తందారులు దళితులపై దౌర్జన్యానికి పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. లావుని పట్టాలను భూ యజమానులకు తెలవకుండానే అధికారులు కబ్జాదారులు ఒకటై పట్టాలను అక్రమంగా చేసుకున్నారని వారిపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఉన్నత స్థాయి అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేసేందుకు సమగ్ర విచారణ చేసి అర్హులైన వారికి పట్టాలు అందజేయాలని వారి భూములు వారికి చూపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకుడు శంకర్, బాధితులు శంకరయ్య, సూర్యాదాస్, విజయ్, సోమయ్య, ఋషి, కొండయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సంఘ బలోపేతం, ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యం

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పరమావధిగా భావించి, పిఆర్‌టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘాన్ని మరింత బలోపేతం చేయడంలో భగంగా క్రియాశీలంగా వ్యవహరిస్తున్న చక్రాల హరి ప్రసాద్‌ను వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాలతో నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, పార్వతీ సత్యనారాయణ తదితరులు హైదరాబాదులో హరిప్రసాద్‌ను అభినందించారు. జారీ చేసిన నియామక పత్రాన్ని ఆదివారం నాడు బైంసాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పి.ఆర్.టి.యు తెలంగాణ జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న అందజేశారు. సంఘ నిబంధనలకు నియమితులైన హరిప్రసాద్ కు జిల్లా అన్ని మండల ఉపాధ్యాయులు అభినందలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల 2వ వేతన స్థిరీకరణలో భాగంగా ఈ నెల 16వ తేదీ నా వేతన సవరణ సంఘం చైర్మన్ శివశంకర్ ను డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని మూడు, నాలుగు కేటగిరిల ఇంటి అద్దె పెంపుకు నివేదించడం జరిగిందన్నారు.ఆటోమెటిక్ అడ్వాన్సును 5,10,15,20,25 గా అమలు పరచాలని కోరడం జరిగిందన్నారు.మోడల్ ఎయిడెడ్ పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో వద్దు కింద వేతనాలు అందించాలని సూచించడం జరిగిందన్నారు.కేజీబీవీ ఉపాధ్యాయులకు టైం స్కేలను అమలు పరచాలన్నారు.ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు,హింది,పీఈటీ పోస్టులను గ్రేడ్ వన్ గా ఉన్న తీకరించాలని కోరడం జరిగిందన్నారు.గ్రాట్యూటీని 16 లక్షల నుండి 25 లక్షలు గా ఉన్న తీకరించాలని సూచించడం జరిగిందన్నారు.ఉపాధ్యాయ సమస్యల ను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి సంఘం కృషి చేయడం జరుగుతుందన్నారు.పెండిగ్ లో ఉన్న జిపిఎఫ్ దరఖాస్తులు తక్షణమే పరిశీలించి ఉపాధ్యాయుల ఖాతాలలో డబ్బులు జమ చేయాలని చేసిన పోరాటానికి సంబంధిత శాఖ అధికారులు అంగీకరించడం జరిగిందన్నారు.త్వరలోనే డబ్బులు ఉపాధ్యాయుల ఖాతాలో జమవుతాయని ధీమా వ్యక్తంపరిచారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శంకర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు బుద్ధోళ్ల చంద్రకాంత్,రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైలు కింద పడి వ్యక్తి మృతి



ప్రజాపక్షం/ సిర్పూర్ టి : కొమురంభీం జిల్లా కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ కు సమీపంలో ఆదివారం ఉదయం గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సురేష్ గౌడ్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని రైలు ఢీకొని ఒకరు మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించలేదన్నారు. మృతదేహాన్ని సిర్పూర్ టి మార్చురీకి తరలించినట్లు తెలిపారు.

# విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి



ప్రజాపక్షం/మందమర్రి : జైపూర్ పవర్ ప్లాంట్ లో ఎంతో నైపుణ్యం ఉన్న ఇంజనీర్ కిరీటి అధికారుల ఒత్తిడికి లోనై ఆత్మహత్యకు పాల్పడ్డాడు అని, కిరీటి మృతిపై అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సి అండ్ ఎండి బలరాం నాయక్ కు వినతి పత్రాన్ని మందమర్రి ఎస్ఓటు జీఎం రాజేశ్వర్ రెడ్డి ద్వారా పంపించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ సంస్థ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న అధికారులపై ఒత్తిడి తీసుకు రావడానికి తీవ్రంగా భావిస్తున్నామన్నారు. కిరీటి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/మందమర్రి : మందమర్రిలోని ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశానికి ఆన్ లైన్ లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ దేవానంద్ తెలిపారు. అడ్మిషన్ పొందేవారు వెరిఫికేషన్ రుసుం రూ. 100లు చెల్లించి జూన్ పది లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మెరిట్ ప్రాతిపదికన సీట్ల కేటాయింపు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పదవతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రజా ప్రతినిధులకు మార్గదర్శనం పుచ్చలపల్లి సుందరయ్య

ప్రజాపక్షం/కాసిపేట : ప్రజా ప్రతినిధి ఎలా ఉండాలో ఆచరణలో చూపించిన వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని సోమగూడెం గ్రౌండ్ వాకర్స్, క్రీడాకారులు అన్నారు. ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మకిచ్చిన మాటకు కట్టుబడి చదువు పూర్తి చేసి, ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన సుందరయ్య తెలంగాణలో సాగిన వెట్టిచాకిరి, రాజకార్ల ఆగడాలు, నియంతృత్వ నిజాం ప్రభుత్వం పాలనపై జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి, ప్రజల తరుపున పోరాటం చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. ఎంఎల్‌ఏ, ఎంపిగా, ప్రతిపక్ష నాయకుడిగా ఉండి సుందరయ్య ఎంతో బాధ్యతలు నిర్వహిస్తు ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అండ్ క్రీడాకారులు సంకే రవి, భైరగోని, సిద్దయ్య, అజ్మీరా శ్రీనివాస్, బొగే పోశం, శ్రీనివాస్, సదానందం, రాజలింగు, చిలుముల శ్రీనివాస్, చెన్నూరి శ్రీనివాస్, కౌశిక్, వర్షిత్, ప్రేమ్ కుమార్,అనిల్ కుమార్, సాయి తేజ, చరణ్, క్రీడాకారులు పాల్గొన్నారు.




## నూతన కార్యవర్గం ఏర్పాటు



ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ , ఎస్టి, నాలుగో తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సర్వసభ సమావేశంలో జిల్లా కార్యవర్గ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఈ. నరసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రమేష్ తెలిపారు.జిల్లా అధ్యక్షులు గా పి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా జే సారంగ పాణి, జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఏ రాజమౌళి, సెక్రటరీగా ఎం దేవేందర్,జిల్లా ఉపాధ్యక్షులుగా అబ్దుల్ కరీం,నరేష్,జిల్లా కోశాధికారి ఆర్ రమేష్, కుమారస్వామి,జిల్లా సంయుక్త కార్యదర్శి జి రాజశేఖర్,జిల్లా సహాయ కార్యదర్శికే శంకరయ్య ,జిల్లా ప్రచార కార్యదర్శి ఈ రాజకుమార్,జిల్లా ఆఫీస్ కార్యదర్శిజి రమేష్, జిల్లా ఈసీ నెంబర్ జి భువనేశ్వరి ,జి స్వరూప, ఎం ప్రభాకర్,ఎం ప్రేమ్ సాగర్, కేస్వామి,తహర్‌ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు.

## హరితహారం మొక్కలకు నిప్పంటించారు



ప్రజాపక్షం/శంకరపట్నం: మండల పరిధిలోని కాచాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం నర్సరీలో గుర్తు తెలియని వ్యక్తులు మొక్కలకు నిప్పంటించిన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలో పల్లె ప్రకృతి వనంలో ఉన్న మొక్కలను కావాలనే దుండగులు నిప్పు అంటించి కాల్చారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనతో గ్రామంలోని నర్సరీకి సుమారు పదివేల వరకు నష్టం వాటిల్లిందని స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించిన పల్లె ప్రకృతి వనంలోని మొక్కలను కాల్చిన దుండగులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని , ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్లు పెంచాలి

బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్



ప్రజాపక్షం/రామగిరి : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ ల రిజర్వేషన్ లు పెంచాలని పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ డిమాండ్ చేశారు. కమాన్పూర్ మండల కేంద్రంలో ఆదివారం బీసీ సంక్షేమ సంఘం మండల స్థాయిసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీసంక్షేమ సంఘం సమావేశంలో బీసీ రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థలఎన్నికలుపెట్టకూడదన్నారు. ముందు బీసీ లెక్కలు తేల్చాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కామారెడ్డిలో నిర్వహించిన సభలో బీసీ డిక్లరేషన్ హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోకూడదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీలకు ఇచ్చిన వాగ్దానాలు అన్నిటిని సంపూర్ణంగా పరిష్కరించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.జూన్ మాసంలో స్థానికసంస్థల ఎన్నికల నిర్వహిస్తామంటూ చెప్పడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉన్నదని, బీసీలను రాజకీయంగా అణచి వేసే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఈ సమావేశం లో బీసీ సంక్షేమ సంఘంనాయకులుపాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలకు డిమాండ్



ప్రజాపక్షం/కరీంనగర్: సేవాభావంతో వెలసిన విద్యాలయాలు నేడు వ్యాపార ధోరణితో ప్రజలను ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నాయని ప్రైవేట్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్ పేరెంట్స్, స్టూడెంట్స్ అసోసియేషన్ అభిప్రాయపడింది. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యాలయాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమస్యలపై పోరాడేందుకు తమ సంస్థ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మేధావులు మౌనం వహించడం వల్లే సమాజంలో దోపిడీ జరుగుతుందని, అధికారుల అండదండలతో విద్యాలయాలు ఇష్టారాజ్యంగా దోచుకుంటున్నారని వారు ఆరోపించారు. ప్రతి సంవత్సరం ఫీజులు పెంచుతూ, బుక్స్, స్కూల్ డ్రెస్‌లు అందిస్తూ విద్యాసంస్థలు వ్యాపారం చేస్తున్నాయని దుయ్యబట్టారు. గుర్తింపు లేని నిబంధనలు పాటించని విద్యాసంస్థలను గుర్తించి వాటిని వెంటనే రద్దు చేయాలని కోరారు. త్వరలో జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. విద్యాసంస్థల తల్లిదండ్రులు , మేజర్ అయిన కాలేజీ విద్యార్థులు తమ సంస్థలో చేరవచ్చునని, సలహాలు, సూచనలు కూడా అందించవచ్చునన్నారు. సమావేశంలో సంస్థ గౌరవ అధ్యక్షుడు బత్తిని సత్యనారాయణ గౌడ్, అధ్యక్షురాలు లత, నగర అధ్యక్షుడు దయ్యాల ఓంప్రసాద్, మహిళా కన్వీనర్‌గా కటుకోజ్వల సరోజన, ఉపాధ్యక్షులుగా రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సిరిసిల్ల మనోజ్ కుమార్, కోశాధికారిగా సనుగుల సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా గద్దల సృజన్, కార్యనిర్వాహక కార్యదర్శిగా గసికంటి వెంకటేష్‌లతో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య సేవలు అపూర్వం



ప్రజాపక్షం / కోనరావుపేట : రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో సిపిఎం జిల్లా కమిటీ నాయకురాలు జవ్వాజి విమల ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య బడుగు బలహీన వర్గాల కోసం అంటరానితనం విముక్తి కోసం ఎంతో కృషి చేశారని, 17 సార్లు ఎమ్మెల్యేగా, ఎంపిగా తన సేవలను ప్రజల కోసం అంకితం చేశాడని, పిల్లలొద్దని ప్రజలే తన పిల్లలని తనకున్న ఆస్తులను పేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. సైకిల్‌మీద అసెంబ్లీకి వెళ్లి పేదల సమస్యలను అసెంబ్లీలో గళం విప్పిన గొప్ప మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బుచ్చయ్య, నర్సవ్వ, పోశవ్వ, సులోచన, పావని, గాయత్రి, భవానీ, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మోహిని ఏకాదశి ఉత్సవాలు



ప్రజాపక్షం/కరీంనగర్: నగరంలోని తిరుమలనగర్ లోని మయూరగిరి పీఠం శ్రీ నిలయంలో అత్యంత వైభవంగా మోహిని ఏకాదశి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ప్రముఖ జ్యోతిష్య వాస్తు ఆగమ శాస్త్ర పండితులు, పీఠాధిపతులు నమిలికొండ రమణాచార్య స్వామి ఆధ్వర్యంలో ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు , లక్ష్మీ నారాయణ సూక్త అభిషేకాలు, అష్టోత్తర ఆరాధనలు, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణాలు, అష్టాక్షరి మూల మంత్ర సహిత లక్ష్మీ నారాయణ హోమం, శ్రీసూక్త సంపుటి కరణ తదితర యజ్ఞ కార్యక్రమం వైభవంగా జరిగింది. భగత్‌నగర్, హనుమాన్‌నగర్, తిరుమలనగర్, గణేష్‌నగర్, రాంపూర్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఏకాదశి నాడు నారాయణ మూర్తిని ఆరాధించడం వలన సకల పాపాలు తొలగిపోతాయని, మనశ్శాంతి కలుగుతుందని , ఆరోగ్యం చేకూరుతుందని రమణాచార్యులు తెలియజేశారు. రామకృష్ణమాచార్యులు, వివేక్‌స్వామి, రమేష్ స్వామి, పండితులు శ్రీరామ సేవా తరంగిణి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు. వచ్చే విరాధిని ఏకాదశి ఉత్సవంలో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు.

## సుందరం ఫౌండేషన్ ద్వారా బియ్యం అందజేత



ప్రజాపక్షం/రామగిరి : పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దాసరి పల్లె పేద కుటుంబానికి చెందిన దాసరి రాజమ్మ (55 ) సంవత్సరాలు ఇటీవల వడదెబ్బ తగిలి మరణించింది. విషయం తెలిసిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారా 25కేజీల బియ్యం మృతురాలు రాజమ్మ కుటుంబానికి అందజేసి మృతి పట్ల ఆ కుటుంబానికి తమ ప్రగాఢసానుభూతిని తెలియజేసారు.ఈకార్యక్రమంలో బోగే రమేష్, దాసరి శ్రీధర్, బోగే శేఖర్, బోగే ప్రశాంత్ , కుటుంబ సభ్యులతో పాటు తదితరులుపాల్గొన్నారు.

## ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తు

ప్రజాపక్షం /సుల్తానాబాద్ : 2024–25 విద్యా సంవత్సరానికి గాను గర్రెపల్లి ప్రభుత్వ ఆదర్శ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ తెలిపారు. ఎంపిసి, బైపిసి ,సిఇసి, ఎంఇసి వంటి నాలుగు గ్రూపులలో ఒక గ్రూపుకు 40 చొప్పున మొత్తంగా 160 సీట్లు కలవు. పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన బాల బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి సందర్శించవలసిన వెబ్సైట్ www. tsmodel schools.comఈ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఫీజు లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుల చివరి తేదీ 31.05 .2024. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఐకెపి సెంటర్ల పరిశీలన



ప్రజాపక్షం /రామగిరి : రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని పిఎసిఎస్ ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం సందర్శించారు. వర్ష ప్రభావం దృష్టిలో పెట్టుకొని వడ్లను త్వరగా కొనుగోలు చేయాలని ధాన్యం తూకం వేయడానికి హమాలి కొరత ఉన్నందున హమాలీల సంఖ్య పెంచి త్వరగా ఐకెపి సెంటర్ నుండి ధాన్యాన్నితరలించాలని సూచించారు. ఆరెల్లి కొమురయ్య గౌడ్, మండల ప్రచార కమిటీ చైర్మన్‌ముత్యాల శ్రీనివాస్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు అవినాష్ గౌడ్, మండల యువజన అధ్యక్షుడు దాసరి శివ గౌడ్ ఉన్నారు.

## ఎలిగేడు మాజీ ఉపసర్పంచ్ మృతి

ప్రజాపక్షం /సుల్తానాబాద్ : ఎలిగేడు మాజీ ఉపసర్పంచ్ చలందుల చంద్రశేఖర్ యాదవ్ (50) ఆదివారం మృతి చెందారు. ఆయన గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని పెద్దపెల్లి శాసనసభ్యులు చింత కుంట విజయ రమణారావు పరామర్శించారు.

## హామీలు మరిచిన కాంగ్రెస్

ప్రజాపక్షం/ఇల్లందకుంట: తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లను కనీస మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తామని మేనిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్ నేడు అందుకున్న భిన్నంగా వ్యవహరిస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలో బిజెపి శ్రేణులతో కలిసి తిరుపతిరెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇచ్చిన హామీలనే అమలు చేయలేని కాంగ్రెస్‌పార్టీని ఎవ్వరు విశ్వసించే పరిస్థితి లేదన్నారు.మండల ప్రధాన కార్యదర్శులు బైరెడ్డి రమణారెడ్డి, ఆరెల్లి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గసభ్యులుఉప్పులరమేష్,కంకణాల సురేందర్ రెడ్డిఉన్నారు.

# ఉన్నత విద్యకు దోస్త్

డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం..

ప్రారంభమైన అడ్మిషన్ల ప్రక్రియ

రిజిస్ట్రేషన్ సందేహాల నివృత్తికి హెల్ప్ లైన్ ఏర్పాటు

కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 840 సీట్లు



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ రూరల్ :** అనేక రకాలైన కొలువులకు కనీస విద్యార్హత డిగ్రీ, అలాంటి డిగ్రీ విద్యను అభ్యసించడానికి రాష్ట్ర ప్రభుత్వ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ) అనే ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తోంది. రాష్ట్రంలోని అన్ని డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులు వారికి ఇష్టం వచ్చిన కళాశాలలో చేరేలా దోస్త్ ద్వారా సాధ్యమవుతుంది. దీంతో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే విధంగా మరింత సులువుగా ఉంటుంది. ప్రస్తుతం ఇంటర్ పూర్తయిన విద్యార్థులు దోస్త్ ద్వారా దరఖాస్తులు చేసుకుంటే మెరిట్ ప్రకారం విద్యాశాఖ సీట్లు కేటాయిస్తుంది.

**దరఖాస్తు విధానం:** ఇంటర్ పూర్తయిన విద్యార్థులు హెచ్ టిటిపిఎస్ దోస్త్. సిజిజి, జిఒవి. ఇన్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలి. అంతకు ముందు విద్యార్థులు ఆధార్ కార్డుకు వ్యక్తి గత ఫోన్ నంబర్ నమోదు చేసి ఉండాలి. మొదటి విడతలో దరఖాస్తుకు రూ.200, రెండు, మూడో విడత లో రిజిస్ట్రేషన్ కోసం రూ.400 చెల్లించాల్సి ఉంటుంది. తర్వాత విద్యార్థి దోస్త్ ఐడి, పిన్ పొందుతారు. వీటి సాయంతో ఆన్ లైన్ లో ఏ



కాలేజీలో చేరాలనుకుంటున్నారో కళాశాల వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. వీలైనన్నీ ఎక్కువ కాలేజీల ఆప్షన్లు ఇవ్వాలి.

**కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 840 సీట్లు**

కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కశాలలో అన్ని విభాగాలలో కలిపి 840 సీట్లు అందుబాటులో ఉన్నాయి. పూర్తిస్థాయిలో సీట్ల భర్తీ కోసం ప్రిన్సిపల్, అధ్యాపకులు కృషిచేస్తున్నారు. కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరిన విద్యార్థులకు డిగ్రీతో పాటు వివిధ పరీక్షలపై అవగాహన కెరీర్ గైడెన్స్ అందించనున్నారు. దోస్త్ రిజిస్ట్రేషన్లో ఏమైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే విద్యార్థుల సందేహాలు నివృత్తి చేసేందుకు కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ ళాశాలలో జిల్లా స్థాయి హెల్ప్ లైన్ సెంటర్ ని ఏర్పాటు చేశారు.

**ఆయా విభాగాల వారిగా సీట్ల వివరాలు**

బి.ఎ తెలుగు మీడియం 180 సీట్లు, బి.ఎ ఇంగ్లీష్ మీడియం 180 సీట్లు, బికాం కంప్యూటర్స్ 180 సీట్లు బి.ఎస్.సి, (బిజడ్‌సి) 180 సీట్లు, బి.ఎస్.సి (ఎం.పి.సి) 120 సీట్లు ఉన్నాయి.

**సాంకేతిక సమస్యలు ఎదురైతే హెల్ప్ లైన్‌ను సంప్రదించాలి : ప్రిన్సిపల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల**

కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని విభాగాలలో కలిపి 840 సీట్లు అందుబాటులో ఉన్నాయని. విద్యార్థులు కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఉచిత సేవా కేంద్రం నుండి గాని, లేదా ఏదైన మీ సేవా కేంద్రం నుండి గాని దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తు సమయంలో విద్యార్థులకు ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ను సంప్రదించాలి. ప్రస్తుతం డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి మొదటి విడత ప్రవేశాలు ఈ నెల 6 నుండి ప్రారంభం అయిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఇతర వివరాలకు 7013607011, 9440194179 ఫోన్ నెంబర్ ని సంప్రదించగలరని కోరారు.

## యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

డిఎస్‌పి నాగేంద్ర చారి

**ప్రజాపక్షం/వేములవాడ :** రుద్రవరం గ్రామం లో డిఎస్‌పి నాగేంద్ర చారి ముంపు గ్రామాలలో ఉపాధి పొందడం కొరకు మిత్ర ఫౌండేషన్ ఇంద్రారెడ్డి, రామచంద్రయ్య ద్వారా తేనే పెంపకం, ఇతర ఉపాధీల, గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత తేనే పెంచి అమ్మడం ద్వారా మంచి ఉపాధి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణ స్వామి, మాజీ సర్పంచ్ లు ఊరడి రాంరెడ్డి, పిల్లి రేణుక కనుకయ్య, మాజీ ఎంపీటీసీ వంకాయల భూమయ్య, మాజీ వార్డ్ సభ్యులు బెజుగం మహేష్, తునికి కనుకరాజు, కట్ట లావణ్య తిరుపతి, నడిగొట్ల స్వప్న హరికృష్ణ, మెడికల్ రాజిరెడ్డి, గోనె భాస్కర్, చల్ల నర్సయ్య, కూతురు బక్కయ్య, ఎరుకల రాజిరెడ్డి, ఊరడి నర్సింహా రెడ్డి, ఎరెడ్డి సాయిరెడ్డి, సంతపురి లింగారెడ్డి, అలిపిరి సురేష్ రెడ్డి, తునికి రవి, కాసర్ల అరుణ్, అలిపిరి హన్మాండ్లు,పచ్చిమట్ల పర్శరాములు,ఎర్ర లచ్చయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వరికొనుగోళ్ళు విజయవంతం..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్, దుమాల పరిధిలోని వ్యవసాయ సహకార పరిమితి సంఘంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్‌ను ప్రారంభించారు.ఆదివారం వ్యవసాయ సహకార సంఘం డైరక్టర్లు విలేకరుల ప్రకటన చేసి మాట్లాడారు.నెల రోజులలో సుమారుగా పదమూడు వేల క్వింటాళ్ళ వరకు వరిధాన్యం కొనుగోలు చేసినట్లు డైరక్టర్ కానపురం లక్ష్మణ్ అన్నారు.ఆదివారంతో కొనుగోలు ముగిసిందని ధాన్యాన్ని రైస్ మిల్ సెంటర్‌లకు తరలించిన హమాలీ కార్మికులకు,సెంటర్ ఇంచార్జ్‌కు సొసైటీ తరపున ధన్యవాదాలు చెప్పారు.కార్యక్రమంలో డైరక్టర్లు బట్టురాజు యాదవ్,మొగుళ్ళ శ్రీనివాస్ యాదవ్,సీవో చెవుల సతీశ్,ఇంచార్జ్ కదిరెభాను తదీతరులున్నారు.

## నూతన ఆలయ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** భక్త ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు మిల్కూరి చంద్రయ్య ఆధ్వర్యంలో గొల్లపల్లి మండలం ఆత్మకూర్, దమన్నపేట గ్రామంలో భక్త ఆంజనేయ స్వామి పెద్ద జయంతి సందర్భంగా జాతర ఉత్సవాలు ఘనంగా జరుపబడును. కావున అందుకు నూతనంగా ఆలయ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా బొలిశెట్టి నరేష్, వైస్ చైర్మన్‌గా గుండా స్వామి, రేగుంట బాబయ్య, ప్రధాన కార్యదర్శి కురుమల్ల రాజయ్య, కోశాధికారి రాజు రాజేందర్, సహాయ కార్యదర్శి మిట్ట కిష్టయ్య, కురుమల్ల శంకరయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ఆలయ కమిటీ సభ్యులకు గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తమపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తు భక్త ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కొరకు అహర్నిషలు కష్టపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి నియామకం



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మల్లాపూర్ మండల కేంద్రంకు చెందిన సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సిరాజుద్దీన్ మన్సూర్ నియామక ఉత్తర్వులను జారీ చేయగా కృష్ణారావు చేతుల మీదుగా అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, నర్సింగ రావు, కృష్ణారావు లకు రఫీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి తోడ్పాటును అందిస్తానని రఫీ పేర్కొన్నారు. కాగా రఫీ నియామకం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా పుచ్చలపల్లి సందరయ్య వర్ధంతి





**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి ని నిర్మల్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజు నిర్వహించడం జరిగింది.సిపిఎం జిల్లా కార్యదర్శి దుర్గం నూతన్ కుమార మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడిగా పార్లమెంటుకు సైతం సైకిల్ పై వెళ్ళి సాధారణ జీవితం గడిపి ప్రజల మన్ననులు పోందాడు,భూమి,భుక్తి,విముక్తి కోసం పోరాడి 10 లక్షల ఎకరాల భూములను పేదలకు సాధించిపెట్టిన గొప్ప విప్లవకారుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాకుర్ తిరుపతి,తొడసం శంభు,పట్టణ నాయకులు డి.పోశెట్టి,చందుల సాయికిరణ్,సంతోష్,కనక పవన్ లు పాల్గొన్నారు.

**ప్రజా పక్షం/పెద్దపల్లి రూరల్ :** కమ్యూనిస్టు నాయకుడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు స్వతంత్ర సమరయోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆదివారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ పెద్దపల్లి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ జెండాను సిపెల్లి రవీందర్ ఏరియా కార్యదర్శి ఆవిష్కరించారు. అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సి పి ఎం పార్టీ ఏరియా కార్యదర్శి సీపెల్లి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు జి జ్యోతి,కల్లెపల్లి అశోక్ లు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ప్రాముఖ్యుడు కుల వ్యవస్థను, పెత్తందారులకు వ్యతిరేకంగా అనునిత్యం ప్రజల కోసం పోరాటాలు చేసిన నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ పేద ప్రజల కోసం సొంత భూమిని పేద ప్రజలకు పంపిణీ చేసిన నాయకుడు మరియు పార్లమెంటుకు కూడా సైకిల్ పై వెళ్లిన నిరంబండమైన నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య , నేటి తరం పుచ్చలపల్లి సుందరయ్య, జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్, జిల్లాల ప్రశాంత్ మొదుంపల్లి శ్రవణ్ కుమ్మరి నవీన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కరీంనగర్:** కమ్యూనిస్టు పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతిని ప్రముఖ వ్యాపారి, సామాజికవేత్త ఎం.శ్రీనివాస్ కుమార్ ఆద్వర్యంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంధర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, మొట్టమొదటి భారతదేశ ప్రతిపక్ష నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన ధీరశాలి అని కొనియాడారు. 1936లో మొట్టమొదట వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించారన్నారు. దళితుల పట్ల కులవివక్షత, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. పార్లమెంటుకు సైకిల్‌పైనే వెళ్లి నిరాడంబరంగా నిలిచారన్నారు. సాగునీటి ప్రాజెక్టులను సమగ్రంగా అధ్యయనం చేసి ప్రజారాజ్యం పుస్తకం రాశారని, నేటికీ ఆచరణ యోగ్యంగా ఉన్నాయని తెలిపారు. నేటి ఎన్నికల్లో బూర్జువా పార్టీలు డబ్బు, మద్యం, దౌర్జన్యాలు జరుగుతున్నాయని, ప్రజాస్వామ్యబద్దంగా జరగలేదని పేర్కొన్నారు. రాజకీయాన్ని వ్యాపార సరుకుగా మార్చేశారని వాపోయారు. సుందరయ్య నీతి నిజాయితీ, నిరాడంబర జీవితం, త్యాగం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు, ప్రజాసంఘాలను నిర్మించడమే ఆయనకు ఇచ్చే నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు, శ్రీనివాస్ కుమార్, జి.వాసు, విష్ణుమూర్తి, పవన్, దయాకర్, భరత్, విశాల్ తదితరులున్నారు.

## గుర్తుతెలియని కారు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/చందుర్తి :** గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి గాయాల పాలైన ఘటన మండలంలోని లింగంపేట గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లింగంపేట గ్రామ బస్టాండ్ ప్రాంతంలో రుద్రంగి నుండి వేములవాడ వైపు వెళ్తున్న గుర్తుతెలియని కారు ఢీకొని బోదాసు వెంకటి (55) తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి కుటుంబ సభ్యులు అతడిని అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈ ఘటనపై చందుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



## మహా మయూర పురస్కార సమాజ సేవ అవార్డు అందుకున్న చింత సుధీర్



**ప్రజాపక్షం / జగిత్యాల జిల్లా ప్రతినిధి :** జగిత్యాల జిల్లాకు చెందిన చింత సుధీర్ తను చేసే రక్తదాన, కరోనా కష్టకాలంలో ఉచిత ఆటో రవాణా సౌకర్యం, అన్న ప్రసాదం, చలి వేంద్రం, ఇతర సమాజ సేవలను గుర్తించి హైదరాబాద్ మౌలాలి, సికింద్రబాద్‌లోని ఏఎన్ఎస్, 24 టివి, ఎస్ఎస్, ఆర్‌కే అకాడమీ ఆధ్వర్యంలో మహా మయూర పురస్కార సమాజ సేవ అవార్డును అందుకున్నారు.

## గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం కళలకు నిలయం

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** గోదావరిఖని ప్రాంతంలోని దుర్గానగర్ లోని లక్ష్మీ ప్రసన్న ఏసి ఫంక్షన్ హాల్ లో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి సంబంధించిన కళాకారుల సమ్మేళనం జరిగింది. ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో దాదాపు 70 మంది కళాకారులు హాజరై తమ అనుభవాలు పంచుకున్నారు. ప్రజానాట్యమండలి, అరుణోదయ, కళా సంఘాల సమైక్య, సింగరేణి కళాకారుల ఐక్యవేదిక, సారధి సంఘాల తరపున పాత తరం కొత్త తరం కళాకారుల సమ్మేళనం ఒక సంరంభమై, సంబరమైంది. ఇప్టా జాతీయ సమితి నాయకులు కే స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దెల దినేష్ జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసిన అనంతరం కళాకారులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. గోదావరిఖని గనులకు నిలయమైనట్లే కళలకు పుట్టినిల్లు అని వక్తలు ఉద్ఘాటించారు. కార్మిక కళా సమితి లిటిల్ ఆర్ట్స్ థియేటర్స్, ప్రజా నాట్యమండలి, నవోదయ మిత్ర, కళా మండలి, కృషి కల్చరల్ ఆర్ట్స్, సిరిమువ్వ, అరుణోదయ, మొదలగు సింగరేణి కళాకారులు నల్ల వజ్రాలుగా కళారంగాన్ని సంపన్నం చేశారని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారులే పాటలు పాడి అందర్నీ ముందంజలో ఉండి జనాన్ని చైతన్యపరిచి ఉద్యమానికి ఊపిరి లూదరని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మేదరి శ్రీనివాస్, కొమ్మ చందు యాదవ్, ఆరెపల్లి మానస్ కుమార్, గంగారపు ప్రసాద్, రాజేందర్, రేణిగుంట్ల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.